సెప్టెంబర్ 2014

రూ. 20/-

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక



## అపూర్వం... చాతుర్మాస్య ఇష్టి

### తొగుట రాంపురం లో మహా శ్రౌత యాగం



# త్రిపుర సుందరీ స్తోత్రమ్



కదంబ వన చారిణీం ముని కదంబ కాదంబినీం
నితంబ జిత భూధరాం సురనితంబినీ సేవితాం
నవాంబురుహ లోచనా మభినవాం బుద శ్యామలాం
త్రిలోచన కుటుంబినీం త్రిపుర సుందరీ మాశ్రయే ॥ 1

కదంబ వన వాసినీం కనకవల్లకీ ధారిణీం
మహార్హ్వమణి హారిణీం ముఖ సముల్లస ద్వాసినీం
దయా విభవ కారిణీం విశదలోచనీం చారిణీం
త్రిలోచన కుటుంబినీం త్రిపుర సుందరీ మాశ్రయే ॥ 2

కదంబ వన శాలయా కుచభరో ల్లస న్మాలయా
కుచోపమిత శైలయా గురు కృపా లస ద్వేలయా
మదారుణ కపోలయా మధురగీత వాచాలయా
కయాపి ఘనలీలయా కవచితా వయం లీలయా ॥ 3

కదంబ వన మధ్యగాం కనక మండలోపస్థితాం
షడంబురుహ వాసినీం సతత సిద్ధ సౌదామినీం
విడంబిత జపారుచిం వికచ చంద్ర చూడామణిం
త్రిలోచన కుటుంబినీం త్రిపుర సుందరీ మాశ్రయే ॥ 4

కుచాంచిత విపంచికాం కుటీల కుంతలా లంకృతాం
కుశేశయ నివాసినీం కుటిల చిత్త విద్వేషిణీం
మదారుణ విలోచనాం మనసిజారి సంమోహినీం
మతంగ ముని కన్యకాం మధుర భాషిణీ మాశ్రయే ॥ 5

స్మరే త్ప్రథమ పుష్పిణీం రుధిర బిందు నీలాంబరాం
గృహీత మధుపాత్రికాం మధు విఘూర్ణ నేత్రాంచలాం
ఘన స్తన భరోన్నతాం గలిత చూలికాం శ్యామలాం
త్రిలోచన కుటుంబినీం త్రిపుర సుందరీ మాశ్రయే ॥ 6

సకుంకుమ విలేపనా మళిక చుంబి కస్తూరికాం
సమంద హసితేక్షణాం స శర చాప పాశాంకుశాం
అశేష జన మోహినీ మరుణ మాల్య భూషాంబరాం
జపాకుసుమ భాసురాం జపవిధౌ స్మరే దంబికామ్ ॥ 7

పురందర పురంధ్రికా చికుర బంధ సైరంధ్రికాం
పితామహ పతివ్రతాం పటు పటీర చర్చా రతాం
ముకుంద రమణీ మణీలస దలంక్రియా కారిణీం
భజామి భువనాంబికాం సురవధూటికా చేటికామ్ ॥ 8

శ్రీమచ్ఛంకర భగవత్పాద కృతం త్రిపురసుందరీ స్తోత్రమ్ సంపూర్ణమ్

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

సెప్టెంబర్ - 2014

సంపుటి-10 విడిప్రతి: రూ.20/- సంచిక-12

పేజీలు 68

ఎస్‌ఆర్‌ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ



గౌరవ సంపాదకులు
**యాయవరం చంద్రశేఖరశర్మ**
**ఆర్.వి.వి. కృష్ణారావు**
ప్రధాన సంపాదకులు
**మరుమాముల రాజమౌళిశర్మ**
సంస్థాపకులు
**మరుమాముల వెంకటరమణశర్మ**
ప్రచురణకర్త, సంపాదకులు
**మరుమాముల రుక్మిణి**
సంపాదక మండలి
**మరుమాముల దత్తాత్రేయశర్మ**
**డా. పూర్ణప్రజ్ఞా భారతి**
**అష్టకాల రామ్మోహన్**
**ఆకెళ్ల విభీషణ శర్మ**
**బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**
**మరుమాముల రామచంద్రమూర్తి**
**ఆదరాసుపల్లి శశిధర్**
**ప్రసాదవర్మ కామఋషి**
సబ్ ఎడిటర్
**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**
గ్రాఫిక్ డిజైనర్
**కంటె సంతోష్‌కుమార్**
ముఖచిత్రం
**సునీతావాసు**
లీగల్ అడ్వయిజర్
**గోపాలకృష్ణ కళానిధి**



ప్రచురణ కార్యాలయం
**దర్శనమ్**
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఇం.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
ఫోన్, ఫ్యాక్స్: 040-27220401, 9441015469
**e-mail: editordarshanam@gmail.com**
**d_darshanam@yahoo.co.in**
మార్కెటింగ్: పి.ఆర్. మార్కెటింగ్, 040-27612041


దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శి న్యపేక్షితమ్ ॥
దర్శనాం తర్ముఖ స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభాస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥

- అష్టకాల నరసింహరామశర్మ

## ఈ సంచికలో ...


భవ్యమాసం.. భాద్రపదం ... 7
- చిల్లర సీతారామారావు

అపురూప శిల్పకళ.. ఘనచరిత కోవెల ... 11
- రాకా సుధాకర్

మహాసాధ్వి అహల్య ... 15
-ఎ.జె. సావిత్రీమౌళి

ధర్మో విదుర రూపేణ ... 19
- డా. పమిడిఘంటం సుబ్బారావు

వెంకట రమణుని కల్యాణోత్సవం ... 23
- ఆకెళ్ల విభీషణ శర్మ

శ్రీమద్దేవీ భాగవతం ... 27
- ప్రణవ పీఠాధిపతి...

తిరుమల చరితామృతం ... 29
- పివిఆర్‌కె ప్రసాద్

వ్యాసభాగవతం ... 31
- వేమూరి వేంకటేశ్వరశర్మ

గీతాసారం... మార్గదర్శకం ... 36
- డా. కె. అరవిందరావు

రామాయణం ... 40
- వనం జ్వాలా నరసింహారావు

మహాభారత సారసంగ్రహము ... 42
- పుల్లెల శ్రీరామచంద్రుడు

అరుణం... అచలం ... 45
- వి.ఎస్.ఆర్. మూర్తి

ఋషుల కోపం కూడా లోకకల్యాణంకోసమే ... 48
- ఎం.వి.ఎస్ సత్యనారాయణ

పవిత్ర రమణుడు ... 52
- కుంటముక్కల లక్ష్మీనారాయణ

శ్రీవేంకటేశ్వర విలాసం ... 54
- వద్దిపర్తి పద్మాకర్

పంచతంత్ర కథామంజరి ... 56
- అయాచితం నటేశ్వరశర్మ

# అవశ్యం .. దేవదాయ వ్యవస్థ ప్రక్షాళనం

ఇప్పటి వరకు సంయుక్తంగా ఉన్న మన రాష్ట్రం ఈ మధ్యనే రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. అనేక లోపాలతో, అవినీతి పంకిలం మునిగి, కునారిల్లుతున్న దేవాదాయ శాఖకు ఇప్పటికైనా మంచిరోజులు వస్తాయని ఆస్తికుల ఆశగా ఎదురు చూశారు. ప్రభుత్వం నుంచి పైసా రాకపోయినా, ఆలయాల ఆదాయంపైన బ్రతుకుతూ, తాము కూర్చున్న కొమ్మను నరుక్కున మూర్ఖుని మాదిరిగా అధికారులు దేవాదాయ వ్యవస్థను భ్రష్టు పట్టించే దుర్గతి ఇప్పటికైనా సమసిపోతుందని భక్తులు ఆరాటపడ్డారు. అందుకుగాను రెండు రాష్ట్రాలలోని దేవాదాయ శాఖలను క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉన్నదని భక్తమండళ్ళ, ధార్మిక పరాయణులు, వితరణశీలురు కోరుకున్నారు. రెండు రాష్ట్రాల దేవాదాయ శాఖలలో సంచలన నిర్ణయాల అవసరం ఉన్నదని వారు భావించారు.

ఒకనాడు సమాజానికి ఆలంబనంగా నిలిచిన దేవాదాయ వ్యవస్థ నేడు ఈ దుస్థితికి రావడానికి మూలకారకులైన అవినీతి తిమింగలాలను ఆ శాఖ నుంచి తరిమికొట్టాలని భక్తులే కాదు, స్వామిజీలు, పరమహంస పరివ్రాజకులు సైతం అభిప్రాయపడుతున్నారు. దాదాపు ప్రతి ధర్మాచార్యుడు తన ధార్మికోపన్యాసాలలో దేవాదాయ శాఖ ప్రక్షాళన గురించే ప్రస్తావించడం గమనార్హం.

దేవాదాయ శాఖను పోషిస్తున్న దేవాలయాల సంఖ్యకు కొదవేం లేదు. ఈ శాఖ నిర్వహణలో రెండు రాష్ట్రాలలో కలిపి దాదాపుగా 40 వేల దేవాలయాలు ఉన్నప్పటికీ, ఈ దేవాలయాలకు భక్తులు కానుకలుగా, ముడుపులుగా ఇచ్చిన రెండు లక్షల ఎకరాల భూములు, పండ్లతోటలు, విస్తారమైన భవనాలు, దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ వేల దేవాలయాల్లో దీపం కూడా వెలగని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. నైవేద్యానికే దిక్కులేని ఆలయాలు పెరిగిపోతున్నాయి.

భక్తుల కానుకలు, విరాళాలు సజీవనదిలా నిరంతరం ప్రవహిస్తున్న ఈ దుస్థితి దాపురించడానికి కారణం ఏమిటి.. అవినీతి, అక్రమం, క్రమశిక్షణా రాహిత్యం, బంధుప్రీతి, ఆశ్రితజనపక్షపాతం వంటి జాడ్యాలతో దేవాదాయ శాఖలో వేళ్ళూనికొనిపోవడమే. రూపాయకు దొరికే కర్పూరం నుంచి ప్రసాదాలలో వాడే సుగంధద్రవ్యాల వరకు, చీపురుకట్టల నుంచి అయ్యవారి ఆరాధనోత్సవాల వరకు అధికారుల అవినీతికి బలికానిదన్నది దేవాదాయ వ్యవస్థలో కనిపించదు.

ఏలినవారు కూడా జీతభత్యాలకు పైసా ఇవ్వరుగాని, ఆలయాల ఆస్తులను మాత్రం ఆస్తికులు కానివారికి సైతం ఆవాస గృహాలు కట్టుకోవడానికి ధారాదత్తం చేస్తారు. పైగా అలా కట్టుకోవడానికి ఆర్థిక సహకారం ఇస్తారు, లేదా వాళ్లే మన పన్ను డబ్బులతో కట్టించి ఇస్తారు. ఇలా ఆలయమాన్యాలలో ఆవాసం ఏర్పరుచుకున్నవారు హైందవేతరులు చాలామందే ఉన్నారు. వారి లెక్క తీయడానికి ఏలినవారికి, అధికార గణానికి ధైర్యం చాలదు. అలా ధారాదత్తం చేయగా ఇంకేమైనా మిగిలి ఉంటే అధికార్లకు, వారి తాబేదార్లకు, ఏలినవారికి, వారి బానిసవర్గానికి సులభంగా ఆక్రమించుకోవడానికి అనువుగా మారిపోయాయి.

పైసా విదల్చని ప్రభుత్వాలను సంతోషపరిచేందుకు అధికారులు ఆలయ మాన్యాలను అత్యల్ప ధరలలో అమ్మకాలకు పెడుతున్నారు. 50 సంవత్సరాలుగా విజయవంతంగా కృషి చేసి హైదరాబాదులోని బంజారాహిల్స్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేయి ఎకరాల భూమిని 40 ఎకరాల కుదించి దేవాదాయ శాఖ అధికారులు ఎవరూ సాధించలేని కొత్త రికార్డులు నెలకొల్పారు. ఇప్పుడు ఈ 40 ఎకరాలను కూడా తెగనమ్మి, ఆ లక్ష్మీపతిని దివాళా తీయించేందుకు ఉత్సాహపడుతున్నారు. మనం చూస్తూ ఉంటే విజయం సాధించి చూపుతారు కూడా. అదేవిధంగా దేవరయాంజాల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి చెందిన 836 ఎకరాల భూమిని పెద్ద పెద్ద బిగ్‌షాట్స్‌కు అతి చవక ధరలకు అమ్మి దేవాదాయ శాఖ అధికారులు పసిడి కలిగిన వారికి సేవలు చేశారు. కడప, కర్నూలు జిల్లాల్లో పుష్పగిరి పీఠానికి చెందిన 300 ఎకరాల భూమిని అక్రమార్కులు కాజేశారు. దేవాదాయ శాఖలో పేరుకున్న (మిగతా 28వ పేజీలో)



**భారతదేశం కర్మభూమి, ధర్మభూమి, తపో భూమి, ఇక్కడి ప్రజలు తమ జీవితాన్ని పవిత్రంగా, క్రమశిక్షణతో నడుపుకోవడానికి, ఇహ, పరలోకములలో ఆనందంగా జీవించడానికి కొన్ని నోములు, వ్రతాలు, పూజలు మున్నగు వాటిని ఏర్పరిచారు మన పెద్దలు. ఇవి క్రమశిక్షణను, శుచి, శుభ్రతను నేర్పుతాయి. ఆస్తికత పెరగాలంటే ప్రతి గృహంలోను ఇంటి పెద్దలు పూజలు చేయాలి. అది చూసిన పిల్లలు అనుసరించి ఆచరిస్తారు.**

# భవ్య మాసం భాద్రపదం

**భ**వ్యము అనగా శుభము నొసంగునది అని అర్థము భాద్రపద మాసములోని నోములు, వ్రతాలు మున్నగునవి శుభమును కలిగించి ఆనందాన్ని ప్రసాదిస్తాయి. సంవత్సరంలో ఆరవ మాసము భాద్రపద మాసము. వర్ష ఋతువు. కావున గృహ నిర్మాణమును చేపట్టకూడదని మత్స్యపురాణము తెలియజేయుచున్నది. ఈ మాసమునందు ఏకాన్నాహార వ్రతమాచరించిన వారికి ధనప్రాప్తి, ఆరోగ్య ప్రాప్తి మున్నగు ఫలితాలు కలుగుతాయి. హృషీకేశుని ప్రీతికొరకు గూడోదనము (పరమాన్నము) లవణములను దానము చేయవలెను. తిథులు సర్వసిద్ధి ప్రదములు. అందువలనే ఆయా తిథులలో వచ్చు నోములు, వ్రతాలు మున్నగువాటిని ఆచరించిన వారికి శుభాలను కలిగిస్తున్నాయి.

భాద్రపద పాడ్యమి నాడు 'మహత్తమ' అను వ్రతాన్ని ఆచరిస్తారు. ఆ రోజు శివుడి బంగారు ప్రతిమను చేయించి, దానిని కలశం మీద ఉంచాలి. పూజ చేసిన తరువాత నలుబది ఎనిమిది ఫలములను గాని, లేదా మోదకములతో శివుడికి నైవేద్యం పెట్టాలి. నైవేద్యము పెట్టిన వాటిలో పదహారు ఫలములను లేదా మోదకములను దేవతలకు, పదహారింటిని బ్రాహ్మణులకు సమర్పించాలి. మిగతా పదహారింటిని కుటుంబ సభ్యులు స్వీకరించాలి.

**శ్లో ॥ ప్రసీత దేవదేవేశ చరాచర జగద్గురో ।**

**వృషధ్వజ మహాదేవ త్రినేత్రాయ నమో నమః**

అని ప్రార్థించి క్షీరమును అధికముగా నొసగు ధేనువును బ్రాహ్మణునకు దానమివ్వాలి. ఒకపూట మాత్రమే భోజనం చేయాలి. ఈ వ్రతాన్ని ఆచరించిన వారు సకల భోగాలనుభవించి అంతమున శివలోకమునకు వెడతారు.

భాద్రపద శుక్ల ద్వితీయ (విదియ) నాడు ఇంద్ర రూపధారి, జగద్విధాత, బ్రహ్మను యథావిధిగా పూజించిన వారికి సర్వయజ్ఞ ఫలములు ప్రాప్తించును.

భాద్రపద శుక్ల తృతీయ (తదియ)నాడు హరితాలికా వ్రతమును ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని సౌభాగ్యవతులయిన స్త్రీలు, కన్యలు ఆచరిస్తారు. ఆ రోజు ఉమామహేశ్వరుల ప్రతిమలను పూజా మండపంలో ఉంచి నమస్కరిస్తూ సంకల్పం చెప్పుకోవాలి. "మమ ఉమామహేశ్వర సాయుజ్య సిద్ధయే హరితాలికా వ్రతమహం కరిష్యే" తర్వాత ధూపము, దీపము, నైవేద్యములతో పూజలు చేయాలి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Darshanam+September+2014**

* * *